ప్రజాశక్తి

మంగళవారం 21 ఫిబ్రవరి 2023 | 5 | కర్నూలు

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ నాగేశ్వరరావు

23న మాక్ డ్రిల్ నిర్వహణ

- డిఆర్‌ఒ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 23న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఎల్‌పిజి బాట్లింగ్ ప్లాంట్, లక్ష్మీపురంలో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు డిఆర్‌ఒ నాగేశ్వరరావు తెలిపారు. మాక్ డ్రిల్ నిర్వహించేటప్పుడు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని డిఆర్‌ఒ నాగేశ్వరరావు, ఆర్‌డిఒ హరి ప్రసాద్ లతో కలిసి నిర్వహించారు. డిఆర్‌ఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ... పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు కూడా అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు. కర్మగారానికి దగ్గరలోని ప్రజలను సురక్షిత ప్రాంతానికి తీసుకువెళ్లడానికి పునరావాస కేంద్రంను ఏర్పాటు చేయాలని సచివాలయ సిబ్బందిచే ప్రజలను అప్రమత్తం చేయించాలన్నారు. పోలీసు వారు పరిసర ప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్ ఉపయోగించి ప్రజలు ఆ కర్మాగారం వైపు వెళ్లకుండా చూడాలన్నారు. అగ్నిమాపక శాఖ వారు ఆ ప్రాంతంలో రెండు ఫైర్ ఇంజన్లను, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినపుడు డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరించారు. ఈ నెల 23న భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, బాట్లింగ్ ప్లాంట్, లక్ష్మీపురం నందు మాక్ డ్రిల్ నిర్వహించేటప్పుడు సంబంధిత శాఖలు సమిష్టి గా సమన్వయంతో పని చేయాలన్నారు. ఫైర్ ఆఫీసర్ అవినాష్ రెడ్డి, ఆర్‌డిఒ హరిప్రసాద్, ఆర్‌డిఒ రమేష్ పాల్గొన్నారు.

కూలి(టి) కోసం..

- దశాబ్దంగా కొనసాగుతున్న వలసలు

- నివారణలో పాలకులు విఫలం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కూలి కోసం కూటి కోసం పట్టణంలో బతుకుదామని పల్లె ప్రజలు పట్టణాలకు తరలిపోతున్నారు. పొట్టకూటి కోసం కుటుంబాలకు కుటుంబాలు ఇతర ప్రాంతాలకు కదలిపోతున్నాయి...

వలసల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నా కర్నూలు జిల్లాలో దశాబ్దాలుగా వలసలు ఆగడం లేదు. ప్రతి ఏడాదీ వర్షాలు సరిగ్గా పడక పంటలు పండకపోవడం వల్ల వ్యవసాయ కూలీలకు పనుల్లేక కర్నూలు జిల్లా నుంచి వలసలు పెద్ద ఎత్తున కనిపించేవి. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల, పత్తి పంటను గులాబీ పురుగు ఆశించడం వల్ల కర్నూలు జిల్లాలోని ఆదోని డివిజన్ పరిధిలో వ్యవసాయ కూలీలు, చిన్నకారు, కౌలు రైతులు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన వర్షానికి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. దాంతో చిన్న రైతులు నష్టాల పాలయ్యారు. కౌలు రైతులకు కనీసం కౌలు కూడా గిట్టలేదు. వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోయింది. దీంతో కర్నూలు జిల్లాలో వలసలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి. ఇప్పటి వరకూ 40 వేల మంది వరకు బతుకు కోసం వలస బాట పట్టారు. కోసిగి, ఎమ్మిగనూరు, నందవరం, హోళగుంద, పెద్దకడబూరు మండలాల నుంచి పట్నాలకు తరలి వెళ్లారు. ఒక్క కోసిగి మండలంలోనే 15 వేల మంది వలస వెళ్లారు. మండలంలో 29,500 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేయగా అధిక వర్షాల వల్ల దాదాపు 6వేల ఎకరాలు, గులాబీ పురుగు ఆశించడం వల్ల 15వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. దీంతో వ్యవసాయ కూలీలకు పని కరువైంది. రైతులకు నష్టాలతో అప్పులే మిగిలాయి. పని కోసం, అప్పులు తీర్చుకునేందుకు తెలంగాణలోని రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో పత్తి విడిపించేందుకు గ్రామాలకు గ్రామాలు తరలిపోయాయి. ఆ మండలంలోని దుద్ది నుంచి 5వేల మంది, చింత కుంట, పల్లెపాడు నుంచి చెరో చోట వెయ్యి మంది ఇలా 15 గ్రామాల నుంచి ఊర్లు వదిలి పట్నాలకు తరలివెళ్లారు. ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల, కలగట్ల, సొగనూరు, కందనాతి, కోటగల్లు, దేవిబెట్ట, ద్రైవందిన్నె, ఏనుగుబాల, పెసలదిన్నె గ్రామాల నుంచి ఇప్పటి వరకూ 5 వేల మంది వలస వెళ్లారు. నందవరం మండల వ్యాప్తంగా 2500 ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా అధిక వర్షాలకు 70 శాతం పంట దెబ్బతింది. దీంతో కనకవీడు, నందవరం, మాచాపురం, పులిచింత, పొనకలదిన్నె,

కోసిగి రైల్వే స్టేషన్ నుంచి వలస వెళ్తున్న కూలీలు

సామలగూడూరు, మిట్టసోమాపురం గ్రామాల నుంచి ఇప్పటి వరకూ 4 వేల మంది గుంటూరులో మిరప పనులకు, తెలంగాణలోని శాంతి నగర్, రంగారెడ్డి, సంగారెడ్డి ప్రాంతాల్లో పత్తి విడిపించేందుకు వెళ్లారు. హోళగుంద మండలంలోని గజ్జహళ్లి, వందవాగలి, నెరణికి, హోళగుంద, హెబ్బటం గ్రామాల నుంచి వెయ్యి మంది బెంగళూరు, హైద్రాబాద్‌కు మట్టి పని, కూలి పని కోసం వలస వెళ్లారు. పెద్ద కడబూరు మండలంలోనూ అదే పరిస్థితి నెలకొంది. చిన్న తుంబలం, కల్లుకుంట, పెద్ద కడబూరు, చిన్న కడబూరు, జాలవాడి, కంబలదిన్నె, నాగలాపురం, రంగాపురం, పులికనుమ నుంచి ఇప్పటి వరకూ రెండు వేల మంది వలస బాట పట్టారు. ప్రతి ఏడాదీ వలసలు కొనసాగుతున్నా వాటి నివారణకు అధికారులు శాశ్వత చర్యలు చేపట్టకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జనాభా 6 వేలు.. వలస 5 వేలు..

కోసిగి మండలం దుద్ది గ్రామం వలసలకు చిరునామాగా మారిపోయింది. ఆ గ్రామ జనాభా 6 వేలు కాగా దాదాపు 5 వేల మంది ఈ ఏడాది వలస వెళ్లారు. ప్రతి ఏడాదీ ఈ గ్రామంలో వలసలు పెరుగుతూనే ఉన్నాయి. కుటుంబంలో పని చేయగలిగిన వారంతా వలస వెళ్లగా వృద్ధులు, చిన్నారులు మాత్రమే గ్రామంలో ఉన్నారు. దాంతో గ్రామంలోని వీధులన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి.

తక్షణమే ఉపాధి పనులు చేపట్టాలి

- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి.

జిల్లాలో పంటలు దిగుబడి సరిగా రాక వ్యవసాయ కూలీలకు పనులులేక అనేక ఆర్థిక ఇబ్బందుల నుంచి కుటుంబాలను పోషించుకోవడం కోసం వ్యవసాయ కూలీలు, చిన్న సన్నకార రైతులు జిల్లాలో 30 నుంచి 40 వేల కుటుంబాలు వలసలు వెళ్ళాయి. ఇది ప్రభుత్వం యొక్క వైఫల్యం. వలసలు నివారించడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఉపాధి పనులను 200 రోజులు పెట్టేలాగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీగా గతంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదు. దానివల్ల చాలా కుటుంబాలు వలసలు వెళ్లాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్లో ఉపాధి పనుల కోసం నిధులు తగ్గించి ద్రోహం చేసింది. తక్షణమే ఉపాధి పనులు చేపట్టాలి. వలసలను నివారించే చర్యలు చేపట్టాలి.

భార్య, పిల్లలతో...

- పందికోన ఎల్లప్ప, దుద్ది, కోసిగి మండలం.

భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి మొత్తం కుటుంబం అంతా వలస వెళ్లాం. ఊర్లో ఉంటే కుటుంబాన్ని పోషించుకునేందుకు కావాల్సిన ఆదాయం రావడం లేదు. మాధవరంలో ఉన్న ఫ్యాక్టరీలోనూ మొత్తం బీహార్ వాళ్లను పెట్టుకున్నారు. అందుకే గుంటూరులో మిర్చి పనులకు వెళ్లాం. రోజుకు రూ.400 కూలీ ఇస్తున్నారు.

వలసల నివారణకు చర్యలు

- అమర్‌నాథ్ రెడ్డి, డ్వామా పీడీ.

జిల్లాలో ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాల్లోనూ పెట్టాం. ఏ ఒక్క వ్యవసాయ కూలి కూడా ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలస వెళ్లకుండా ఇక్కడే పనులు చూపుతున్నాం. గ్రామ సభల ద్వారా ఉపాధి హామీ పథకం అమలుపై అందరికీ అవగాహన కల్పిస్తున్నాం.

26న ఉద్యమ కార్యాచరణ

- అమరావతి జిల్లా ఛైర్మన్ గిరి కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిన నేపథ్యంలో ఈనెల 26న ఎపి జెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని జిల్లా ఛైర్మన్ గిరి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని రెవెన్యూ పొదుపు భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రకటించిన 11వ పిఆర్‌సి రివర్స్ పిఆర్సి అని విమర్శించారు. ఈ పిఆర్‌సి వల్ల తమకు ఒరిగిందేమీ లేదన్నారు. తాము భద్రంగా దాచుకున్న సొమ్మును కూడా తీసుకోలేని దుస్థితి ప్రస్తుతం నెలకొందన్నారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర మహా సభలో అనేక అంశాలపై తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని సిఎస్‌ను కోరామన్నారు. అయితే ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి హామీ రాకపోవడంతో ఉద్యమ కార్యచరణలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యామన్నారు. 26న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి జిల్లా జనరల్ సెక్రెటరీ కృష్ణ ప్రభుత్వ వాహన డ్రైవర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఆర్‌టిసి ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాసరావు స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు శంకర్ నాయక్, డిఆర్‌డిఎ ఉద్యోగుల సంఘం నాయకులు గిడ్డయ్య, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు లోకేష్, రామాంజనేయులు, విఆర్‌ఒల సంఘం నాయకులు సూరిబాబు, మహిళా విభాగం ఛైర్మన్ సువర్ణమ్మ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మధుసూదన్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ఎ.మధుసూదన్ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం అమరావతి నుంచి జాబితాను విడుదల చేసింది. మధుసూదన్ ఆదోని పట్టణానికి చెందిన వారు. ఆయన ప్రస్తుతం వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నారు. చాలా కాలంగా ఆయన వైసిపిలో ఉన్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కూల్‌డ్రింక్‌లో విషం కలిపి...

- కుమారునికి, కుమార్తెకు ఇచ్చి తాను తాగిన తండ్రి - 108లో పత్తికొండ ఆస్పత్రికి తరలింపు - మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలింపు..

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప (29), కుమారుడు తిమ్మరాజు (2), పల్లవి (1)కి కూల్ డ్రింక్స్‌లో విషం కలిపి తాను కూడా విషం తాగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. తుగ్గలి మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన తిమ్మప్ప భార్య పిల్లలతో కలిసి హైదరాబాదులో పనులు చేసుకుంటూ ఉన్నారు. తమ ఊరికి పోదామని భర్త భార్యను అడిగినప్పటికీ తాను నిరాకరించడంతో పూర్తిగా మనస్థాపానికి గురైన తిమ్మప్ప తమ స్వగ్రామైన చెన్నంపల్లికి పిల్లలను తీసుకుని వచ్చాడు. సోమవారం తుగ్గలిలో విషం తాగి తాను కూడా విషం తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ముగ్గురిని చూసి గ్రామస్తులు 108 కు సమాచారం అందించారు. 108 హుటాహుటిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపు చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూలు పత్తికొండ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

చికిత్స పొందుతున్న తిమ్మప్ప, తిమ్మరాజు, పల్లవి

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఎన్నికల రాష్ట్ర ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లెయిమ్స్, అబ్జెక్షన్లు వెంటనే పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. ఓటర్ల జాబితాలో డూప్లికేషన్, అర్హత లేని వారిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్స్ ప్రతిపాదనలు, పోలింగ్ స్టేషన్ లోని బ్యాలెట్ బాక్సులు భద్రతా, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ నియోజికవర్గానికి సంబంధించి ఫామ్-7, పట్టభద్ర నియోజికవర్గానికి సంబంధించి ఫామ్-8 పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ సెంటర్స్ సంబంధించిన ప్రతిపాదనలు ఈ నెల 28లోపు పంపాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా 24 గంటలలోపు ఎన్నికల సంఘానికి తెలపాలన్నారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ ఏమైనా మార్పు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఎన్నికల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ నాగేశ్వరరావు డిపిఒ నాగరాజు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో 30 గొర్రెలు దుర్మరణం

ప్రజాశక్తి-కోడుమూరు :

చనిపోయిన గొర్రెలను చూపుతున్న బాధితుడు

కోడుమూరు మండలంలోని కృష్ణాపురం గ్రామంలో 30 గొర్రెలు అశ్వస్థతో మరణించాయి. కృష్ణాపురం గ్రామంలో కురువ పెద్ద మస్తాన్ అనే గొర్రె కాపరుల రైతు తనకున్న 120 గొర్రెలలో ఆదివారం రోజు అకస్మాత్తుగా 30 గొర్రెలు చనిపోయాయి. గొర్రెలరోగ నియంత్రణ మందు తాపడం వల్ల అందులో ఏదైనా డబ్బాలో లోపం ఉందో మరేమో తెలియదు మందు తాగిన కొద్దిసేపటికి 30 గొర్రెలు చనిపోయాయి. మరో 30 గొర్రెలు అస్వస్థకు గురై స్పృహ లేకుండా పడిపోయాయని రైతు మస్తాన్ తెలిపాడు. ఆయన మాట్లాడుతూ గొర్రెలను మేపుతూ వాటిపైన జీవనాధారం చేస్తున్న నాకు 30 గొర్రెల ఒకేసారి చనిపోవడం కోలుకోలేని నష్టం ఏర్పడిందన్నారు. ఇప్పటికే చాలావరకు అప్పులు చేసుకుని గొర్రెలను కొన్నానన్నారు. ఈ పరిస్థితుల్లో అర్థాంతంగా 30 గొర్రెలు చనిపోవడం, మరో 30 గొర్రెలు పరిస్థితి కూడా క్లిష్ట పరిస్థితిగా ఉందన్నారు. అవి కూడా బతుకుతాయో లేదోనని భయం వేస్తుందని మస్తాన్ నాయకులు, అధికారుల ముందు వాపోయారు. సంఘటనా స్థలాన్ని వెటర్నరి ఎడి రామ సుబ్బారెడ్డి పాలకుర్తి వెటర్నరీ డాక్టర్ బాలస్వామి, అంబులెన్స్‌తో వచ్చి పరిశీలించారు. మిగిలిన గొర్రెలకు వైద్యం అందిస్తున్నారు. చనిపోయిన గొర్రెలను పరిశీలించి పై అధికారులు తెలియజేస్తామన్నారు.

గొర్రెల కాపరి మస్తాన్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

చనిపోయిన గొర్రెల యజమాని కురువ మస్తాన్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర మద్దిలేటి సిఐటియు మండల కార్యదర్శి జిపి.వీరన్న, సిపిఐ మండల కార్యదర్శి బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన గొర్రెల కాపరి కురువ మస్తాన్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని సమస్యలతో కూడిన వినతి పత్రం కోడుమూరు తహశీల్దార్ శేషపణికి అందించారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కురువ మస్తాన్‌కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

ఎమ్మెల్యేతో బాధితులు

అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదయిన గుడిసెవాసులను తప్పకుండా ఆదుకుంటామని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. కర్నూలు బుధవార పేటలోని కిందిగేరిలో అర్ధరాత్రి ఒక గుడిసెలో మంటలు చెలరేగి గుడిసె పూర్తిగా దగ్ధం అయిందని అన్నారు. స్థానిక వైసిపి నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అక్కడ వెళ్లి బాధితులను సోమవారం పరామర్శించారు. గుడిసె దగ్ధమై, కోల్పోయిన బాధితులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘటనకు దారి తీసిన కారణాలను వారితో తెలుసుకున్నారు. అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో హఠాత్తున ఫ్రిడ్జ్ నుండి మంటలు చెలరేగి వేగంగా గుడిసె మొత్తం వ్యాపించిందని, గుడిసెతో పాటు లోపల ఉన్న సామాన్లు అన్ని మంటకు దగ్ధమయ్యాయని తెలిపారు. అదృష్టవశాత్తు లోపల ఎవరు లేనందున ప్రాణ నష్టం జరగలేదని ఎమ్మెల్యే కు తెలిపారు. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు. ముందు ఆయన వైసిపి నగర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినతి పత్రాలు స్వీకరించారు. సంబంధిత సమస్యలపై అధికారులకు నేరుగా ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మల్లారెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైసిపి నాయకులు కేదార్నాథ్ సూర్యుడు హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వింటున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

విచారించి న్యాయం చేస్తాం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి సిద్ధార్థ్ కౌశల్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 103 ఫిర్యాదులు వచ్చాయి. పశు సంవర్ధక శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశారని నందికొట్కూరుకు చెందిన మౌలాలి ఫిర్యాదు చేశారు. హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశారని కర్నూలుకు చెందిన హేమంత్ కుమార్ ఫిర్యాదు చేశారు. కులం పేరుతో దూషిస్తూ ఒక వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్నూలు , క్రిష్ణనగర్‌కు చెందిన శ్రీనాథ్ ఫిర్యాదు చేశారు. రైల్వే డిపార్ట్ మెంట్‌లో హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఒక వ్యక్తి మోసం చేశాడని కర్నూలు, కల్లూరు మండలం, లక్ష్మీపురం గ్రామానికి చెందిన రాజారత్నం, ఫక్కీరయ్యలు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ హామీ ఇచ్చారు. సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి. ప్రసాద్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

నిరీక్షణకు ఫలితం !

-డాక్టర్ మధుసూదన్ కు వరించిన ఎమ్మెల్సీ పదవి

-ఆదోని డివిజన్లో బోయ సామాజిక వర్గానికి మరో ఉన్నత పదవి

-అంచలంచెలుగా ఎదుగుతున్న డాక్టర్ మధుసూదన్

సిఎం జగన్‌ను కలిసిన డాక్టర్ మధుసూదన్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : దశాబ్ద కాలం నిరీక్షణ ఫలితంగా వైసిపికి చెందిన డాక్టర్ మధుసూదన్‌కు ఎమ్మెల్సీ పదవి వరించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోటలో కర్నూలు జిల్లా నుంచి బోయ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ మధుసూదన్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఖరారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 18 ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించారు. డాక్టర్ మధుసూదన్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించడంతో ఆయన అభిమానులు స్థానిక వైసిపి నాయకులు, బోయ సామాజిక వర్గానికి చెందిన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నిరీక్షణకు ఫలితం : డాక్టర్ మధుసూదన్ మొదటి నుంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొని, వాల్మీకులతో సోదర భావంగా మెలుగుతూ, వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటూ వాల్మీకి సమస్యలను తెలుసుకుంటూ గ్రామాల్లో పర్యటిస్తూ వాల్మీకులను ఏకం చేసేందుకు కృషి చేశారు. వాల్మీకి విగ్రహాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్ రెడ్డి బోయ సామాజిక వర్గానికి ఆదోని డివిజన్లో వాల్మీకులు అధిక సంఖ్యలో ఉండడంతో అప్పట్లో ఎమ్మెల్యే టిక్కెట్‌ను డాక్టర్ మధుసూదన్‌కు కేటాయించారు. చివరి వరకు మంత్రాలయం టికెట్ డాక్టర్ మధుసూదన్ కేటాయిస్తారన్న సమయంలోనే చివరి నిమిషంలో స్థానిక నాయకులు దలవయ్య రామయ్యకు మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. అప్పటినుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి అనుకూలంగా ఉటూ, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డ గెలుపునకు కృషి చేశారు. 2009లో డాక్టర్ మధుసూదన్‌కు వైద్య విధాన పరిషత్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఖరారు చేశారు. అంతలోనే డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆ పదవి ఆయనకు దక్కలేదు. అనంతరం వైఎస్. జగన్మోహన్ రెడ్డి వైసిపి స్థాపించిన నేపథ్యంలో ఓదార్పు యాత్ర తరుణంలో ఇంటికి వచ్చి డాక్టర్ మధుసూదన్‌కు భరోసా కల్పించారు. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత డాక్టర్ మధుసూదన్‌కు బోయ వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అప్పగించారు. రెండేళ్లకుపైగా ఛైర్మన్‌గా కొనసాగుతూ ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి వరించింది. డాక్టర్ మధుసూదన్ ఫోను ద్వారా మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవీ రావడం ఎంతో ఆనందంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి యువ నాయకులు జయమనోజ్ రెడ్డి, ధరణిరెడ్డి, ప్రదీప్‌రెడ్డితో పాటు ఉమ్మడి ఎంపిలకు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారం చేపట్టేలా కృషి చేస్తానని తెలిపారు.

ఫిజియోథెరఫిని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని భవిత కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ఫిజియోథెరపిని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు వీరేష్ వికలాంగులకు సూచించారు. సోమవారం సుమారు 10 మంది వికలాంగులకు ఈ ఫిజియో పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఈ భవిత కేంద్రంలో విద్యతో పాటు వైద్యం, ఆయా వికలాంగుల పరికరాలు ఇస్తారని అన్నారు.

టైలర్ బాష అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండల హోసూరు గ్రామానికి చెందిన టైలర్ బాష అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, టైలర్ బాష మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబ సభ్యులకు 7000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హోసూర్ గ్రామ టైలర్లు భాస్కర్ హజరత్ పాల్గొన్నారు.

ఆవాజ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ఆవాజ్ కర్నూలు నగర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని నగర నాయకులు ఇక్బాల్ హుస్సేన్ కోరారు. సోమవారం కర్నూలు సుర్జిత్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22న కర్నూలు నగరంలోని జిబి ఫంక్షన్ హాల్‌లో ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మహాసభలలో మైనార్టీల సమస్యలు, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు, ఉర్దూ యూనివర్సిటీ, యునాని మెడికల్ కాలేజ్ ప్రధానమైన అజెండాలుగా ఉంటాయనిచెప్పారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, విధానాల పైన కూడా ఈ మహాసభలలో చర్చించాస్తామని వివరించారు. రాబోయే మూడు సంవత్సరాలలో ఆవాజ్ చేయవలసిన కార్యక్రమాలు రూపొందించుకొని, తీర్మానాలుచేసి ఆమోదిస్తారన్నారు. ఈ మహాసభలకు ముఖ్యమైన కార్యకర్తలు, వీధులలో ఏర్పడిన ఆవాజ్ కమిటీ సభ్యులు, ఆవాజ్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అబ్దుల్ దేశాయ్, ఇంతియాజ్, ఇలియాజ్, ముహమ్మద్ షరీఫ్ లు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్స్‌కు పెండింగ్ బకాయి వేతనాలు చెల్లించాలి

- ఎంపిడిఒకు సిఐటియు వినతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎంపిడిఒ గీతావాణికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్స్‌కు పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రీన్ అంబాసిడర్స్‌తో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వాలని కోరారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్మికులతో పని చేయిస్తున్నారని తెలిపారు. దానికి అనుగుణంగా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. గ్రామాలను శుభ్రపరుస్తూ చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని తెలిపారు. జిఒ 680 ప్రకారం రూ.10 వేల వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.6 వేలు ఇస్తున్నారని చెప్పారు. అది కూడా సరిగా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని కోరారు. పనిముట్లు, రిక్షా మరమ్మతులకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులను సమీకరించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒ గీతావాణికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు నాయకులు వీరారెడ్డి, ఉపాధ్యక్షులు తిక్కప్ప, స్వచ్ఛభారత్ కార్మికులు హనుమంతు, రామాంజనేయులు, నరసప్ప, హనుమన్న, నరసింహయ్య పాల్గొన్నారు.

ఆర్‌బికెలో నమోదు చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - హాలహర్వి

రబీలో సాగు చేసిన శనగ, జొన్న పంటకు ఈ-క్రాప్ చేయించుకున్న వారు త్వరగా ఆర్‌బికెలో శనగ పంట కొనుగోలు కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎఒ శివశంకర్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని హాలహర్వి ఆర్‌బికెలో ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల్లో శనగ పంటకు రిజిస్ట్రేషన్ చేపడుతున్నామని తెలిపారు. రైతులు సంబంధిత ఆర్‌బికెలకు వెళ్లి విఎఎలు కానీ, ఎంపిఇఒలతో కానీ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ప్రభుత్వం శనగ క్వింటాకు రూ.5,335 మద్దతు ధర కల్పిస్తోందని తెలిపారు. దళారులకు పంటలను అమ్మి మోసపోకూడదని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మొబైల్ నెంబరు, ఆధార్ కార్డు ఆర్‌బికెకు తీసుకెళ్లాలని తెలిపారు.

భూకంప బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కౌతాళం

సుభాన్‌కు నగదు అందజేస్తున్న ఆవాజ్ కమిటీ నాయకులు

భూకంపం వల్ల సర్వం కోల్పోయిన టర్కీ, సిరియా బాధితులకు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని బదినేహాల్, కుంటనహాల్, కామవరం, నదీచాగి, గుడికంబాలి, హాల్వి, చూడి, కౌతాళంలోని జామియా, మదిన, నురాని, మజీద్ అక్స మజీదుల్లో ఆవాజ్ కమిటీ సభ్యులు సేకరించిన రూ.52,120 ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూకంప బాధితులను ఆదుకొనేందుకు మానవత దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ విపత్తు చోటు చేసుకున్నా బాధితులను ఆదుకోవడంలో ఆవాజ్ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈ నగదును బాధితులకు పంపుతామన్నారు. ఆవాజ్ కమిటీ మండల, టౌన్ కమిటీ సభ్యులు ఖాజా హుస్సేన్, టైలర్ ఖాదర్ బాషా, షేక్షావలీ, మహబూబ్ బాషా, ఇస్మాయిల్, గౌస్ పీర్, హుస్సేన్ బాషా, యాసీన్ పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన ఎరిగేరి...

- వైభవంగా పల్లకి మహోత్సవం

ప్రజాశక్తి - కౌతాళం

మహాశివరాత్రికి ఎరిగేరి గ్రామం ముస్తాబైంది. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా కొండపై ఉన్న ఆంజనేయ స్వామి ఉత్సవాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గ్రామమంతా విద్యుద్దీపాల అలంకరణతో, కాంతులతో కళకళలాడుతోంది. గ్రామస్తులు స్వామి దేవాలయం వద్ద తలనీలాలు సమర్పించారు. కొండ ప్రాంతమంతా భక్తులతో కోలాహలంగా మారింది. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా పల్లకి : సోమవారం స్వామివారి పల్లకి గ్రామంలోకి రావడంతో సంబరాలు అంబరాన్నంటాయి. స్వామివారి పల్లకిని భక్తుల ఆధ్వర్యంలో ఊరేగించారు. వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్, మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కౌతాళం సర్పంచి పాల్ దినకరన్, నాయకులు ఉమాపతి పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామ నాయకులు నీలకంఠ రెడ్డి వీరికి ఆహ్వానం పలికారు. టిడిపి మండల కన్వీనర్ ఉల్లిగయ్య స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. టిడిపి మంత్రాలయం యువ నాయకులు దివాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, నాయకులు వెంకటపతి రాజు, నందు స్వామివారిని దర్శించుకున్నారు.

పల్లకి మహోత్సవంలో పాల్గొన్న ప్రదీప్ రెడ్డి

పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తాం

- గులున్షావలీ ట్రస్ట్ అధ్యక్షులు మజహార్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని పేదలందరికీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందించడమే గులున్షావలీ ట్రస్టు ముఖ్య లక్ష్యమని ట్రస్టు అధ్యక్షులు మజహార్ అహ్మద్ తెలిపారు. సోమవారం స్థానిక గులున్షావలీ ట్రస్ట్ ప్రాంగణంలో నూతనంగా ట్రస్టు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్టు అధ్యక్షులుగా మజహార్ అహ్మద్ నిజామి, ఉపాధ్యక్షులుగా మస్తాన్ నిజామి, సయ్యద్ నఫీజ్ బాష, కార్యదర్శిగా మేస్త్రి గుల్జార్ అహ్మద్, సహాయ కార్యదర్శిగా కెకెబి.ఖాదర్ బాషా, ట్రెజరర్‌గా ఫిరోజ్, లీగల్ అడ్వయిజర్‌గా అబ్దుల్ రషీద్, పాండు రంగయ్య శెట్టి, బసవరాజ్ స్వామి, ఖలీద్‌తో పాటు మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మజహార్ అహ్మద్ మాట్లాడారు. 2013 నుండి ట్రస్టు ఆధ్వర్యంలో పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని రూ.10లకే అందిస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో అన్ని రకాల వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి తక్కువ ఖర్చులో వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందిస్తామని చెప్పారు. అవకాశాన్ని కల్పించిన ట్రస్టు ఛైర్మన్ అండ్ ఫౌండర్ సయ్యద్ నబీపీర్ సాహెబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆదోని ఖాజీ అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

సొంతింటి కల సాకారం దిశగా చర్యలు

- సొంత స్థలం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలి
- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

అర్హులైన వారందరికీ సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సొంత స్థలం కలిగి పట్టా లేక డాక్యుమెంట్ కలిగిన వారు ఇంటి నిర్మాణం కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డాక్యుమెంట్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టా లేక డాక్యుమెంట్, బియ్యం కార్డుతో సచివాలయాల్లో సంప్రదిస్తే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని చెప్పారు. పట్టాలు కలిగి ఉన్నామని, ఇల్లు కట్టుకునేందుకు అవకాశం కల్పించాలని చాలామంది తన దృష్టికి తెచ్చారన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఆన్‌లైన్ ఓపెన్ అయిందని, అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజును గెలిపించండి

- గోనెగండ్లలో గోడపత్రికను విడుదల చేసిన ప్రజాసంఘాలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. సోమవారం గోనెగండ్లలోని బస్టాండు ముందు పోతుల నాగరాజును గెలిపించాలని కోరుతూ ముద్రించిన గోడ పత్రికలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నరసింహులు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.కరుణాకర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు ఖాజా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రంగ, డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్షులు మారేసు మాట్లాడారు. విద్య, ఉద్యోగ హక్కుల కోసం, వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం, రాజకీయాల్లో ఉన్నతమైన విలువల కోసం పరితపిస్తూ పోతుల నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకులు నేటి పరిస్థితుల్లో శాసనమండలిలో మన వాణిని వినిపించేందుకు అత్యంత అవసరమని చెప్పారు. మార్చి 13న జరగబోయే ఎన్నికలకు సన్నద్ధమవుతూ ఈనెల 22న అనంతపురంలో నాగరాజు నామినేషన్ వేస్తున్నారని తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరు కావడంతో పాటు హక్కుల ఉద్యమకారుని శాసనమండలికి పంపించేలా అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. నాయకులు బాబు, రామన్, ఉరుకుంద, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, ఆకాష్, శ్రీరాములు పాల్గొన్నారు. **ఆదోని :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. పట్టణంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన, గోపాల్ ఆధ్వర్యంలో బ్యాంకుల్లో ఉద్యోగులకు కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులైన ఓటర్లను కలిసి పోతుల నాగరాజుకు ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సిఐటియు కార్యాలయ ఆవరణంలో, ఆటోలకు గోడపత్రికలు అంటించి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై చట్టసభల్లో గళమెత్తే సత్తా పోతుల నాగరాజుకు ఉందని తెలిపారు. ఏడాదికి ఒక్క మారు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ శాఖల్లోనే ఖాళీలను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఆ హామీనే మరిచారని విమర్శించారు. ఉద్యోగాల కోసం వేలాది రూపాయలు వెచ్చించి పోటీ పరీక్షలకు కోచింగ్ పొంది నిరుద్యోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆదోని పట్టణంలోని బ్యాంకుల్లో సిఐటియు నాయకులు లక్ష్మన్న, గోపాల్, తిప్పన్న, కృష్ణ మూర్తి ప్రచారం నిర్వహించారు.

గోనెగండ్లలో గోడపత్రికను విడుదల చేస్తున్న ఆనంద్ బాబు

ఆదోనిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జగన్ పాలనలో వాల్మీకులకు అగ్రస్థానం

- రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించిన జగన్‌కు రుణపడి ఉంటాం : జడ్‌పిటిసి విరుపాక్షి

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్ని పదవుల్లోనూ బీసీలకు, అందులో వాల్మీకులకు అగ్రస్థానం కల్పిస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. సోమవారం చిప్పగిరిలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పుడు జరగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కర్నూలు జిల్లా ఆదోని ప్రాంతానికి చెందిన మధుసూదన్ వాల్మీకి, అనంతపురం జిల్లా నుంచి మంగమ్మ వాల్మీకికి స్థానాలు కేటాయించినందుకు ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకుల చిరుకాల వాంఛ ఎస్టీలుగా తొందరలోనే గుర్తిస్తారని, ముఖ్యమంత్రి జగన్ తీవ్ర కృషి చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి వాల్మీకి జగన్‌కు వెన్నుదన్నుగా ఉంటారన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ చెబుతున్న 175 సీట్లను గెలిచి రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని తెలిపారు. మండల వాల్మీకి అధ్యక్షులు లోకనాథ్ పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.N0. 973/2019 in O.S.NO./ 2019 in CFR NO.4507/2019

శ్రీమతీ B.R. రంగనాయకమ్మ. ...అర్జీదారు

-Vs-

శ్రీమతి గుర్రెడ్డి సునిత వగైరా. ...రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటుకు నోటీసులు

2. రెడ్డి గారి. సోమేశ్వర రెడ్డి తండ్రి R.చిన్నరామిరెడ్డి, ఇంటి నం.3-134, బాలాజీ నగర్, స్టాంటన్ పురం, కర్నూలు.

పై నంబరు దావా లో అర్జీదారు దావా ప్లెయింటును 301 రోజు ఆలస్యముగా రిప్రెజెంటేషన్ చేసిన ఆలస్యమును మన్నించి ప్లెయింటును అడ్మిట్ చేసుకొమని అర్జీదారు (వాది) అర్జీ దాఖలు చేసినది. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 2-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 2-3-2023

N. శ్రీనివాస రెడ్డి,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

తారకరత్న మృతి బాధాకరం : టిడిపి

ప్రజాశక్తి-ఆలూరు

సినీ నటులు, టిడిపి నాయకులు తారకరత్న వంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సి.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ అశోక్ తెలిపారు. సోమవారం ఆలూరులోని టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కలిసి తారకరత్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్న వయస్సులోనే నటనతో, రాజకీయ అరంగేట్రం చేస్తూ అందరి మన్ననలు పొందిన మంచి వ్యక్తి లేకపోవడం బాధాకరమని తెలిపారు. అనంతరం అనపర్తిలో చంద్రబాబు రథయాత్రను రాజ్యాంగానికి విరుద్ధంగా అడ్డుకున్నందుకు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. జిల్లా నాయకులు నారాయణ, మద్దిలేటి, సోము, దేవేంద్ర, శేఖర్, వెంకటేష్, లక్ష్మీపతి, మహేష్, అంజినయ్య, రామాంజి, జిలాన్ పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎస్సీ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి సుమాల ఆంథోని, పట్టణ అధ్యక్షులు ఎం.గుంటప్ప డిమాండ్ చేశారు. సోమవారం కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని ఎస్సీ కాలనీలో, చాకలి కాలనీ, కబరస్థాన్‌లో దాదాపు 25 వేల మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో రోజువారీ కూలీలే ఉంటారని, డ్రెయినేజీలు సరిగా లేకపోవడంతో జబ్బులు బారిన పడి ఆర్‌ఎంపి, పిఎంపిల వద్ద రోగాలు నయం కాక డబ్బులు వృథా చేసుకుంటున్నారని చెప్పారు. డ్రెయినేజీలు, కాలువలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. పట్టణ వైస్ ప్రెసిడెంట్ సుమాల రాజు, ఛర్మకారుల సంఘం అధ్యక్షులు కె.భాస్కర్, మండల వైస్ ప్రెసిడెంట్ రాజు, కలగొట్ల నరసింహులు, ఎం.గంగన్న, ఈరన్న, వీరన్న చారి, కె.ఇబ్రహీం, ఎస్.బాబు, పి.బాలు పాల్గొన్నారు.

దేవరను ప్రశాంతంగా జరుపుకోండి : ఎస్ఐ

ప్రజాశక్తి- దేవనకొండ

గ్రామాల్లో దేవర ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ భూపాలుడు గ్రామస్తులకు సూచించారు. మండలంలోని వెలమకూరు గ్రామంలో నిర్వహించే దేవర ఉత్సవాల అనుమతి కోసం ఇరు వర్గాల ప్రజలు సోమవారం పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వారితో మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, ఘర్షణలు, అల్లర్లు లేకుండా చూసుకునే బాధ్యత గ్రామస్తులదేనని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుని తమ అనుమతి తీసుకోవాలని సూచించారు. సర్పంచి భాస్కర్, వైసిపి నాయకులు రామచంద్ర పాల్గొన్నారు.

ఆర్‌జెడి ప్రతాపరెడ్డిని సస్పెండ్ చేయాలి

- సిపిఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న ఆర్‌జెడి ప్రతాపరెడ్డిని సస్పెండ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ జయన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, ఎఐకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సత్యన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజ్ మాట్లాడారు. రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల్లో భాగంగా ఆదోని జోతిర్మయ కళాశాలలో 10వ తరగతి పరీక్షలపై అవగాహన పేరుతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి చిన్నన్న, ప్రజాసంఘాల నాయకులు తిమ్మగురుడు, రాజీవ్, జబ్బార్, వీరేష్, ఖాజా, మాధవ్, సుంకన్న, మల్లికార్జున గౌడ్, వీరేష్, చిన్న రామాంజి, నారాయణ, వీరేంద్ర, మల్లి, శంకర్, వెంకటేష్, పెద్ద రామాంజి, నరసింహులు పాల్గొన్నారు.

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 304/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds (P) Ltd,
Rep by it s Manager. ...DISPUTANT
-Vs-
K.GEETHA & Others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. K.Geetha W/o K.Subramanyam, R/o H.No.45/185-11-A, Narasimha Reddy, Nagar, Kurnool.
2.Y.Venu S/o Y. Shankaranna, W/as Lab Technician,Kurnool Medical College, R/o H.No.77-124-10-50,Sivappa Nagar, Kallur Estate, Kurnool.
3. K.NagaRaju S/o K.Thimmappa Sobordinate, Panchayati Raj Dept. ZIlla Parishad, R/o H.No.49-50A-31, Maddur Nagar, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 299/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds Pvt Ltd.,
Rep by its Manager. ...DISPUTANT
-Vs-
Gajula Teja and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.Gajula Teja S/o G.Naga Raju, R/o Plot No.103,Sri SeethaRama Nilayam, Doctors Colony, Kurnool.
2.Kuruva Venkateswarlu,Record Asst. DEO.Office, Kurnool H.No.8-48, B.Thandrapadu villlage, Kurnool mandal& dist.
3.G. Vishnu Vandana D/o G. C.Veeranna, W/as Asst.Project Manager DRDA, Velugu office, Back side MRO Office, Gonegandla village & Mandal, Kurnool Dist.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S . NO. 19 / 2022

E.హరిశ్చంద్ర రెడ్డి.
...వాది
-Vs-
M. శశికాంత్ రెడ్డి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

M. శశికాంత్ రెడ్డి తండ్రి M. వెంకట రెడ్డి, వ్యాపారం, ఫ్లాట్ నెం.501, సుచంద్ర అపార్ట్‌మెంట్ బాలాజి నగర్, కర్నూలు.

పై నంబరు దావా లో వాది 24-12-2021 వ తేదిన వ్రాసిఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం వాది ఖర్చులతో రిజిష్టరు చేసి ఇవ్వమని అట్లు రిజిస్టరు చేసి ఇవ్వని యెడల కోర్టువారు ప్రతివాది తరుపున వాదికి రిజిస్టరు చేసి ఇవ్వమని 2. ప్రతివాది రిజిస్టరు చేసి ఇచ్చుటకు నిరాకరించినా దావా మొత్తము మరియు అందుపైన 18% ప్రకారం వడ్డీతో వాపసు ఇప్పించుటకు మరియు దావా ఖర్చులు కొరకు దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 24-02-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూల ముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 24-02-2023

D.**భాస్కర రెడ్డి,**
G. **నరేష్ గౌడ్,**
D. **సత్యనారాయణ రెడ్డి,**
వాది పరం న్యాయవాదులు,

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.N0.261/2021 in I.A.N0.204/2021 in O.S.N0. 1149/ 2021

టి.రాములమ్మ మరియు వగైరాలు.
...అర్జీదారులు/వాదులు

ఎదిరి

బోయ మల్దకంటి తిమ్మప్ప మరియు వగైరాలు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

రెస్పాండెంట్ నెం.1 / ప్రతివాదికి నెం.1కు నోటీసు

బోయ మల్దకంటి తిమ్మప్ప తండ్రి బోయ కుక్కల శంకర్ వయస్సు 21 సం.లు, ఇంటి నం.4-279 సి, పడమర బి.సి.కాలనీ, ఉమామహేశ్వరరెడ్డి నగర్, గూడూరు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

ఇందుమూలముగా నీకు తెలియజే యడము ఏమనగా,పై నెంబరులో అర్జీదారులు మీరు కోర్టు ఉత్తర్వులు ఉల్లంగించినందుకుగాను మిమ్ములను సివిలి ప్రిజెన్‌కు పంపవలెనని కోరుతూ పై అర్జీదాఖలు చేసి ఉన్నారు. సదరు అర్జీ విషయములో రెస్పాండెంట్ నెం.1/ ప్రతివాదికి నెం.1అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 2-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 2-3-2023

వై.జయరాజు
యం.ఎ.బి.యల్.,
అర్జీదారుల పరం వకీలు,

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.N0.262/2021 in I.A.N0.204/2021 in O.S.N0. 1149/ 2021

టి.రాములమ్మ మరియు వగైరాలు.
...అర్జీదారులు/వాదులు

ఎదిరె

బోయ మల్దకంటి తిమ్మప్ప మరియు వగైరాలు
...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

రెస్పాండెంట్ నెం.1 / ప్రతివాదికి నెం.1కు నోటీసు

బోయ మల్దకంటి తిమ్మప్ప తండ్రి బోయ కుక్కల శంకర్ వయస్సు 21 సం.లు, ఇంటి నం.4-279 సి, పడమర బి.సి.కాలనీ, ఉమామహేశ్వరరెడ్డి నగర్, గూడూరు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

ఇందుమూలముగా నీకు తెలియజేయ డము ఏమనగా,పై నెంబరులో అర్జీదారులు మీరు కోర్టు ఉత్తర్వులు ఉల్లంగించినందుకుగాను వాటిని అమలుచే యుటకు పోలీసు రక్షణ కోరుతూ పై అర్జీ దాఖలు చేసి ఉన్నారు. సదరు అర్జీ విషయములో రెస్పాండెంట్ నెం.1 / ప్రతివాదికి నెం.1అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 2-3-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 2-3-2023

వై. జయరాజు,
యం.ఎ.బి.యల్.,

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 303/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds (P) Ltd,
Rep by it s Manager. ...DISPUTANT
-Vs-
K. Nagaraju and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. K.Nagaraju S/o K.Thimmappa Sobordinate, ZIlla Parishad, R/o H.No.49-50A-31, Maddur Nagar,Kurnool.
2. R.Maddamma W/o G.Narasimulu, W/as School Assistant Z.P.H.S. Remata, R/o H.No.39/84-97, Bapuji Nagar,Kurnool.
3.M.Prabhakar S/o M.Rama Murthy W/as Senior Asst.M.I.Works Sub-Division R/o H.No.87-1149-7-2,Revenue colony, Near Vijaya Hospital, & Flat No.307,MS9 Apartment, Deva Nagar,Kurnool.
4. P.Dasthagiri Babu S/o P.Sunkaraiah Administrative Officer, APP,Kurnool R/o H.No.4-31-2-9,Balaji Nagar, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 300/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds Pvt Ltd.,
Rep by its Manager. ...DISPUTANT
-Vs-
R.Maddamma and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1.R.Maddamma W/o G.Narasimulu, W/as School Assistant Z.P.H.S. Remata, R/o H.No.39/84-97, Bapuji Nagar,Kurnool.
2.P.Siva Kumari W/o K.Vijaya Bharath, W/as Staff Nurse, Govt. General Hospital, H.No.50/777,Deva Nagar,Kurnool.
3.M.Prabhakar S/o M.Rama Murthy, W/as Senior Asst..M.I Works Sub-Division, Kurnool, R/o H.No.87-1149-7-2,Revenue Colony, Near Vijaya Hospital, Kurnool & Flat No.307.MS9, Apartment, DevaNagar, Kurnool.
4. E.Chandra Shekar S/o E.Chinna Sunkanna, W/as Senior Asst. Water Resources Dept. Kurnool, R/o H.No.8-135-A, Kavali Street, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 302/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds (P) Ltd,
Rep by it s Manager. ...DISPUTANT
-Vs-
K.SREEDHAR RAO and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1.K.Sreedhar Rao S/o K.Venkateswar Rao, M.D.Siri Gold Loans,R/o H.No.86-271-1, Somappa Colony,Kurnool.
2. K.Venkata Ramana Rao S/o K.Swamy Rao, W/as Conductor,APSRTC,Kurnool R/o H.No.1-2-19A, Chinna Tekur Village, Kallur Mandal,Kurnool Dist.
3.M.Boya Thimmappa S/o M.Ranganna, W/as Branch Manager IIFL,Kurnool R/o H.No.2/80,Banavanur village, Aspari,(M) Kurnool Dist.
4.M.Ravindranath Reddy S/o M.Ramathimma Reddy, M.D.Kasi Reddy Narayana Chits,R/o H.No.86/260, Somappa Colony,B.Camp, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 305/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds (P) Ltd,
Rep by it s Manager. ...DISPUTANT
-Vs-
K.SUBRAMANYAM & Others.
...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. K.Subramanyam S/o K.Sunkanna, Manager on Mahok Chits, Kurnoolo, R/o H.No.45/185-11-A, Narasimha Reddy Nagar, Kurnool.
2.M.Yesudas S/o M.Jacob, W/as Tecnician SRBC Nandyal, R/o Plot.No.C-35, SRBC Colony, Nandyal, Kurnool Dist.
3. P.Parvathi W/o MSubramanyam, W/as Mulitipurpose Health Asst. PHC Kallur, R/o H.No.1-16-4, Garib Nagar, Atmakur, Kurnool. Dist.
4. P.JayaSree W/o T.Sivaraj, W/as Staff Nurse,Govt. General Hospital, R/o Plot.No.323, M-Block, Central Plaza, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR), AT KURNOOL
ARBITATION CLAIM PETITION NO. 306/2021

BETWEEN:
M/S Mahodara Chits Funds (P) Ltd,
Rep by it s Manager. ...DISPUTANT
-Vs-
K.SREEDHAR RAO and others.
...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. K.Sreedhar Rao S/o K.Venkateswar Rao, M.D.Siri Gold Loans,R/o H.No.86-271-1, Somappa Colony,Kurnool.
2.S.Hidayathulla Khadru S/o S.Enayathulla Khadri, W/as SG.Teacher in MPP School in Penumada, R/o H.No.45-24K-63-6, Ashok Nagar, Kurnool.
3. K.Venkata Ramana Rao S/o K.Swamy Rao, W/as Conductor,APSRTC,Kurnool R/o H.No.1-2-19A, Chinna Tekur Village, Kallur Mandal,Kurnool Dist.
4.D.Prakash S/o D.Ramanaiah, W/as Sr. Executive in Sirigiri Gold Loans, R/o H.No.2-162,Pusulur Village, Nayakallur(M), Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది. 28-2-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-2-2023

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

ప్రజాశక్తి
మంగళవారం 21 ఫిబ్రవరి 2023
5
నంద్యాల

వలస బాటలో కూలీలు

- ఇప్పటికే 20 వేల మంది వలస
- స్పందించని పాలకులు, అధికారులు
- ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఉపాధి హామీ పనులు నామాత్రంగా జరుగుతున్నాయి. చేసిన పనులకు కూలి సరిగ్గా రాకపోవడంతో ఉపాధి కూలీలు పనుల పట్ల సుముఖత చూపడం లేదు. కష్టపడి పని చేసినా రూ.200 కూడా రాకపోవడంతో ఉపాధి హామీ పనిపై గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు సుముఖంగా లేరు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేసోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకంలో అనేక రకాల నిబంధనలను పెట్టి ఉపాధి కూలీలు ఈ పథకం వైపు చూడకుండా చేయాలనే దురాలోచనలతో కేంద్రం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇందుకు నిదర్శనం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.30 వేల కోట్లు తగ్గించడమే. గత ఏడాది రూ.98,400 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.60 వేల కోట్లు మాత్రమే ఉపాధి హామీకి నిధులు కేటాయించి చేతులు దులుపుకుంది. ఇదిలా ఉండగా గత సంవత్సరం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం పేరుతో ఒక యాప్‌ను తేవడమే కాక రెండు పూటలా పని కల్పించడంతో ఉదయం 9 గంటలకు, సాయంత్రం 4 గంటలకు యాప్‌లో హాజరు వేయాల్సి ఉంటుంది. దీని వల్ల గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం ఉండకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడం వలన కూడా చాలామంది కూలీలు యాప్‌లో హాజరు చేసుకోలేకపోతున్నారు. ప్రతి ఒక్క కూలీ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం కూడా గగనమే. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం బడ్జెట్ లో కోత విధించడం చూస్తుంటే ఉపాధి హామీని పూర్తిగా బలహీనపరచడానికి ప్రయత్నం చేస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి..

బేతంచెర్ల, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ,డోన్ తదితర మున్సిపాలిటీలలో ఉపాధి పనులు జరగడం లేదు ఏకంగా పనులు ఎత్తివేసినట్లు సమాచారం. జిల్లాలో చేసిన పనులకు గత ఏడాది నుండి బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధి కూలీలు అల్లాడిపోతున్నారు. ఈ ఏడాది కూడా నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గ కేంద్రంతోపాటు పారుమంచాల, బన్నూరు, ఆత్మకూరులోని కొన్ని ప్రాంతాలు, డోన్ నియోజక వర్గంలోనూ అనేక కూలీలు గుంటూరు జిల్లా, బళ్లారి,హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్ళినట్లు సమాచారం. ఒక ఊరిలో దాదాపు 20 నుండి 30 కుటుంబాల వరకు వలసలు వెళ్లారు. జిల్లా వ్యాప్తంగా 20 వేల మంది కూలీలు ఇక్కడ పనులు దొరకక, చేసిన పనికి సరైన ప్రతిఫలం దక్కకపోవడంతో ఇతర ప్రాంతాలకు పనులపై వెళ్తున్నారంటే ఇక్కడి అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల ఎంత శ్రద్ధ వహిస్తుందో అర్థం అవుతుంది. ఓ వైపు కేంద్రం బడ్జెట్లో కోత విధిస్తే, రాష్ట్రంలో ప్రభుత్వాలు వలసల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను విస్మరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 7.50 లక్షలు జాబ్ కార్డులుండగా అందులో నంద్యాల జిల్లా దాదాపు 3 లక్షలు జాబ్ కార్డులున్నాయి. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించడంతో పాటు సంవత్సరానికి 100 రోజులు పనులు కల్పించలేకపోతున్నారనే వాదన వినిపిస్తుంది. అందులో కేవలం 60శాతం మాత్రమే పనులను కల్పించి హమ్మయ్య అంటూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. పనులు చేసే చోట ఎక్కడ కూడా కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు.

ఉపాధి కూలీల పట్ల ప్రభుత్వం చిన్న చూపు..

వలసలు నివారించేందుకే ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించి రోజు వేతనం రూ.257 వచ్చేలా చూడాలి. ఉపాధి పనుల దగ్గర సౌకర్యాలు, నీడ వసతి కల్పించాలని, ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లిన కూలీలకు ఆటో రవాణా సౌకర్యం కల్పించాలని, వికలాంగులు, గర్భిణులు, వృద్ధులు చేయగలిగిన పనులను చేయించుకోవాలని చట్టంలో పొందపరచారు. చేసిన పనులను ప్రతివారం కొలతలు వేసి 15 రోజుల్లో లోపల వేతనాలు చెల్లించాలని చట్టం చెబుతున్నప్పటికీ జిల్లాలో రూ.వంద నుండి రూ.150 రూపాయలు మాత్రమే మెజార్టీగా కూలీలకు వేతనాలు పడుతున్నాయి. చేసిన పనులకు గత సంవత్సరం నుండి ఇప్పటికి అనేక మండలాల్లో వేతనాలు అందలేదు. యాప్ ద్వారా రెండు పూటలా ఫొటో అప్‌లోడ్ చేస్తేనే పని చేసినట్లు వస్తోంది. కేంద్ర బడ్జెట్‌ను తగ్గించి రూ.60వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అవి పాత బకాయిలకే సరిపోతాయి. ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేసి వలసల నివారణకు చర్యలు తీసుకోవాలి.

- ఎం.నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.

స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మధుసూదన్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ఎ.మధుసూదన్ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం అమరావతి నుంచి జాబితాను విడుదల చేసింది. మధుసూదన్ ఆదోని పట్టణానికి చెందిన వారు. ఆయన ప్రస్తుతం వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నారు. చాలా కాలంగా ఆయన వైసిపిలో ఉన్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

- సిఐటియు జిల్లా నాయకులు టి.రమేష్ కుమార్
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముద్దతుగా విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - చాగలమర్రి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియు జిల్లా నాయకులు రమేష్ కుమార్ పట్టభద్రులను కోరారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆయన కలిసి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కులు, అధికారాలు, ఆత్మగౌరవం, సిపిఎస్ రద్దు, కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, రాయలసీమ సమగ్ర అభివృద్ధి, రాజకీయాలలో విలువలు, సామాజిక న్యాయం కోసం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. చదువుకున్న విద్యావంతులుగా ఓటును ఒక మంచి నాయకునికి వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్రుడు, మహబూబాషా, ఉపాధ్యాయ సంఘం నాయకులు మహమ్మద్ గౌస్, జాన్సన్, ఉపాధ్యాయులు, **(మిగతా వార్త 6లో..)**

పోతుల నాగరాజును గెలిపించాలని ఓటును అభ్యర్థిస్తున్న సిఐటియు జిల్లా నాయకులు రమేష్ కుమార్

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పూర్ణాహుతి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో నారి కేళములు, ముత్యం, పగడం, సుగంధ ద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలు హోమ గుండంలో ఆహుతిగా సమర్పించారు. ఆ తర్వాత వసంతోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల తర్వాత సదషం, నాగవల్లి కార్యక్రమాలు, స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఇఒ ఎస్.లవన్న దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న దర్శించుకున్న మంత్రి పెద్దిరెడ్డి

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. వీరు ముందుగా స్వామి అమ్మవారు దర్శించుకునేందుకు ఆలయ రాజ గోపురం వద్దకు చేరుకోగానే దేవ స్థానం ఇఒ లవన్న, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సంప్ర దాయం గా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న వేద పండితులు

మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ దంపతులు

- పూర్ణకుంభంతో స్వాగతం

ప్రజాశక్తి- శ్రీశైలం

ప్రసిద్ధ శైవక్షేత్రమైన భ్రమరాంబామల్లికార్జున స్వామివార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఉదయం 9-54 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు గవర్నర్ దంపతులు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. సున్నిపెంట హెలిప్యాడ్ నుండి శ్రీశైలంలోని భ్రమరాంబా అతిథిగృహం వద్ద కాసేపు సేద తీరిన అనంతరం శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్ల దర్శనార్థం గవర్నర్ దంపతులు ఆలయం వద్దకు ఉదయం 10-44 గంటలకు చేరుకున్నారు. గంగాధర మండపం వద్ద రాష్ట్ర గవర్నర్ ధర్మపత్ని సుప్రభ హరిచందన్, కుమారుడు ప్రశంజిత్ హరిచందన్, కోడలు సరోజిని హరిచందన్‌లకు ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ లవన్న, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

స్వామి అమ్మవార్లను ప్రత్యేక పూజలు

రత్నగర్భగణపతిస్వామిని దర్శించుకుని హారతిని స్వీకరించారు. తదుపరి మల్లికార్జునస్వామిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికా గుండంలో (సరస్వతీ నదీ అంతర్వాహిని) ప్రతిబింబించే ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకున్నారు. తదుపరి భ్రమరాంబాదేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కుటుంబానికి అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. తరువాత శేషవస్త్రాలను, లడ్డుప్రసాదాలను, స్వామి అమ్మవార్ల జ్ఞాపికను ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డిచక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ లవన్నలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గురుమహంతు ఉమామహేష్, ఎం.విజయలక్ష్మి, ఎ.లక్ష్మీ సావిత్రి, మేరాజోత్ హనుమంత్ నాయక్, డాక్టర్ కనకదుర్గ, ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గవర్నర్‌కు వీడ్కోలు: భ్రమరాంబ అతిథి గృహం నుండి సున్నిపెంట హెలిప్యాడ్‌కు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు.

రాష్ట్ర గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ప్రజలకు అందుబాటులో ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సచివాలయాలలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి ఆదేశించారు. సోమవారం నంద్యాలలోని వైస్సార్ నగర్, నందమూరి నగర్ సచివాలయాలను మునిసిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్ వైజర్‌తో కలిసి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చే గ్రీవెన్స్‌ని తప్పనిసరిగా స్వీకరించి వాటి పరిష్కారానికి పై అధికారులకు పంపించాలని ఆయన సూచించారు.

బాలస్వామికి వినతి పత్రం అందిస్తున్న కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ధర్నా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు నాయకులు వెంకటయ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మూడు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయని, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు దాదాపు సంవత్సరం నుంచి ఇవ్వడం లేదన్నారు. ఈ విషయాలు మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు నెలల జీతాలు చెల్లించడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి : పారిశుధ్య కార్మికులకు మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షంసుల్ హక్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికులకు ప్రతినెలా 5వ తేదీనే జీతాలు చెల్లించాలని కోరారు.

22న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 22న బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్రరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

వేతనానికి ఆధార్ లింక్ తప్పనిసరి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు వేతనం పడాలంటే తప్పనిసరిగా బ్యాంకు అకౌంట్‌కు ఆధార్‌ను లింకు చేయించుకోవాలని ఎంపీడీవో మధుసూదన రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధి మేటీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పనులు చేసుకునే వారు తప్పనిసరిగా జాబ్ కార్డు కలిగి వారి బ్యాంకు అకౌంటుకు వారి ఆధార్ నెంబర్‌ను తప్పనిసరిగా లింకు చేయించుకుంటేనే వేతనం పడుతుందని లేనిపక్షంలో పడదన్నారు. ఉపాధి పనులను చేసుకుంటున్న 954 మందికి వారి బ్యాంకు అకౌంటుకు, ఆధార్ లింకు చేయించుకోలేదని చెప్పారు. వీరంతా మూడు రోజుల వ్యవధిలో బ్యాంకు అకౌంట్‌కు తమ ఆధార్ నంబరును లింకు చేయించుకునేలా మేటీలు తెలియజేయాలన్నారు. సమావేశంలో ఎపిఒ ప్రతాప్, ఇసి సుబ్బన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేటీలు పాల్గొన్నారు.

బైరెడ్డి నగర్ సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్‌లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.నాగేశ్వర రావు, నాయకులు కె.భాస్కర్ రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, ఫకీర్ సాహెబ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో కమిషనర్ పి.కిషోర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డి నగర్‌లో తాగునీటి పైపులైన్లు 450 మీటర్లు, విద్యుత్ స్తంభాలు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. నీటి వసతి లేక బిందె నీరు పది రూపాయలు పెట్టి కొనుక్కొని తాగే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కొత్త పైపులైన్, విద్యుత్ స్తంభాలు, ప్రతి ఒక్కరికి 200 రూపాయలకే మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బేస్తరాజు, ఎస్‌బివి మధు నాయుడు, రామిరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గృహ సారధులు, కన్వీనర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. సోమవారం నంద్యాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని 1వ వార్డు నుంచి 14వ వార్డు వరకు గృహ సారధులు, కన్వీనర్లను నియమించారు. అలాగే వారికి ఇంచార్జ్‌గా సలాములాను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, స్థానికంగా నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారం తదిత అంశాలను సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిలువుటద్దం జగన్ ప్రభుత్వం

- త్వరలో వచ్చేది టిడిపి ప్రభుత్వమే : గౌరు దంపతులు

ప్రజాశక్తి - పాణ్యం

వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరు చెబుతూ అభివృద్ధిని గాలికి వదిలేసిందని, నిర్లక్ష్యానికి నిలువుటద్దం జగన్ ప్రభుత్వమని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డిలు పేర్కొన్నారు. పాణ్యం మండలంలోని గోరుకల్లు జలాశయంను టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్‌లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించిన రిజర్వాయర్‌లో 12 టిఎంసిల నీరు నిల్వ వుంచాలని, కానీ ప్రస్తుతం 9 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ వుందన్నారు. నాలుగు జిల్లాలకు తాగునీరు, వ్యవసాయానికి నీటి సదపాయం కోసం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఈ రిజర్వాయర్ ప్రతిపాదన తెచ్చారని, తరువాతి కాలంలో నారా చంద్రబాబు నాయుడు హయాంలో 90 శాతం పనులు పూర్తి చేస్తే ప్రస్తుత ప్రభుత్వం 10 శాతం పనులు చేయలేక రిజర్వాయర్ నిర్వహణను గాలికి వదిలేసిందన్నారు. కరకట్ట పూర్తిగా పగుళ్లు వచ్చిందని, వర్షాకాలం వస్తే పూర్తిగా దెబ్బతిని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం వుందని అన్నారు. ఆమె ఈఈని సంప్రదించగా రూ.72 లక్షలు పనులకు త్వరలో టెండర్లు నిర్వహిస్తామని, మట్టికట్టపై పగుళ్లను పూడ్చడానికి పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు లాయర్ బాబు, రమణ మూర్తి, రంగ రమేష్, ఇప్ప సుధాకర్, జయరామ్ రెడ్డి, పుల్లా రెడ్డి, గుజ్జుల సుబ్బయ్య, ఈశ్వర్ రెడ్డి తదితరులు ఎల్గొన్నారు.

మట్టికట్టను పరిశీలిస్తున్న నేతలు

3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు : తహశీల్దార్

ప్రజాశక్తి - చాగలమర్రి

మార్చి 13న జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఒకటి, పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 1477 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లు, 114 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని తెలిపారు.

తారకరత్న మృతి బాధాకరం : టిడిపి

ప్రజాశక్తి - డోన్

నందమూరి తారకరత్న మృతి చాలా బాధాకరమని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నందమూరి తారకరత్న పని చేసేందుకు ముందుకు వచ్చి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారని అన్నారు. కానీ తారకరత్న మృతి అటు టిడిపిలో, ఇటు నందమూరి కుటుంబంలోనూ తీవ్ర విషాదాన్ని నింపిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, నియోజకవర్గ సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఆర్.ఈ.నాగరాజు, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, రైతు కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు బట్ట సత్యం, నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్‌ఐసి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

చాగలమర్రి : నందమూరి తారకరత్న మృతికి నంద్యాల జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు సంతాపం తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి ఆలంసా గారి హనీఫ్, ఆలంసా గారి మౌలాలి, బషీర్, కొలిమి మా భాష, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొలిమి సోను కొలిమి సున్ని, ఖలీల్, టైలర్ ఖాదర్, కామిశెట్టి రమేష్, జెట్టి నాగరాజు మొహమ్మద్ ఖాసిం షమీర్ లక్ష్మీనారాయణ గౌడ్ కసినేని ఓబులేసు పాల్గొన్నారు.

జైపూర్ కాలు కోసం వ్యక్తికి విరాళం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పట్టణానికి చెందిన సన్న అనే వ్యక్తికి జైపూర్ కాలు కోసం కోవెలకుంట్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు (చిట్టి)లు కలిసి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న అనే వ్యక్తి అయ్యప్ప మాల ధారణ వేస్తూ గురుస్వామిగా ఉండేవారన్నారు. అయితే ఆరు నెలల కిందట అనారోగ్యం కారణంతో కుడికాలు తీసివేశారని, శిష్యుల మైనా తాము కలుసుకొని సన్నాకు జైపూర్ కాలు కోసం ఆర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో ఆయన శిష్యులు పాల్గొన్నారు.

విరాళాన్ని అందిస్తున్న శిష్యులు

సంక్షిప్త సమాచారం..

పనులు చేయిస్తున్న వైసీపీ నాయకుడు బైరి బ్రహ్మం

తువ్వపల్లె రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని తువ్వపల్లె రోడ్డుకు మరమ్మతులు చేపట్టినట్లు వైసిపి నాయకుడు బైరీ బ్రహ్మం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పనులు చేపట్టామన్నారు. వెంకట చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : మండల పరిధిలోని పెట్నికోట- నాయనిపల్లి గ్రామాల మధ్యన వెలసిన శ్రీ ప్రసన్న పార్వతీ సమేత గుండు మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం రాష్ట్రస్థాయి యు క్యాటగిరి ఎద్దుల బల ప్రదర్శన పోటీలు జరిగాయి. మాజీ జెడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్ రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, పేరం సత్య నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కబ్బడ్డీ పోటీల విజేతగా కొంతలపాడు జట్టు

ప్రజాశక్తి - బేతంచెర్ల : మండలంలోని ఎంబాయి గ్రామ సమీపంలో వెలిసిన నీలకంఠేశ్వర భోగేశ్వర స్వామి ఆలయ పరిధిలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ఓర్వకల్లు మండలం కొంతలపాడు కబడ్డీ జట్టు విజేతగా నిలిచింది, రెండవ విజేత ఓర్వకల్లు మండలం గుట్టపాడు కబడ్డీ జట్టు, మూడవ స్థానంలో బేతంచెర్ల మండలం ఎంబాయి జట్టు, బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ జట్లు నిలిచాయి.

సమాజ సేవలో భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు : ప్రతి ఒక్కరూ సమాజ సేవలో పాల్గొనాలని తెలుగుయువత శ్రీశైలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా అన్నారు, సోమవారం మండలంలోని కరివేన గ్రామ సమీపంలోని ఎస్ఆర్‌బిసి కాలనీలో ఉన్న మానవతా వృద్ధాశ్రమంలో వృద్ధులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ వైస్ చైర్మన్ మొమిన్ యూసుఫ్, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు మునీర్, జబివుల్లా పాల్గొన్నారు.

వడ్డెరులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించడం పట్ల హర్షం

ప్రజాశక్తి - పాములపాడు : వడ్డెర సామాజిక వర్గానికి చెందిన చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి కేటాయించడం పట్ల ఎపి వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పాములపాడులో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ పార్టీలు వడ్డెరలకు ఈ అవకాశాన్ని కల్పించలేదని, సిఎం జగన్మోహన్ రెడ్డి కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని ఆపాలి

ప్రజాశక్తి - బనగానపల్లె : పేద, బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యకు దూరం చేసే ప్రాథమిక పాఠశాలల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చామల అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలు : టిడిపి

ప్రజాశక్తి - అవుకు : వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని తెలుగుదేశం పార్టీ యువ నేతలు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, ఐవి ఉగ్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వేములపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్ గురప్ప, నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని, వాటిని త్వరగా జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ ప్రభాకర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కొత్తపల్లిలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మేరీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో డిఇ సమావేశం నిర్వహించారు. అనంతరం జగనన్న ఇళ్ల స్థలాల లేఅవుట్లను పరిశీలించారు. ఇఒఆర్డి శ్రీనివాసులు నాయుడు, హౌసింగ్ ఏఈ పాండు నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ మురళి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎపిపి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి : ఎపిపిగా విధులు నిర్వహిస్తున్న బేతంచెర్ల మండలం బుగ్గానపల్లె తండాకు చెందిన బాలు నాయక్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. బాలు నాయక్ ఆళ్లగడ్డ, నంద్యాల కోర్టులలో ఎపిపిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కర్నూల్లో పిపిగా పని చేస్తూ హఠాన్మరణం చెందారు. ఈయన మతి పట్ల చాగలమరికి చెందిన పలువురు న్యాయవాదులు, పత్రికా విలేకరి బాలుడు తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

'నారాయణ' గుర్తింపు రద్దు చేయాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో నారాయణ స్కూల్ యాజమాన్యం నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులకు పర్మిషన్ లేకుండానే అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున్నారని, వెంటనే గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.మద్రిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంఇఒ ఫైజునిసా బేగంను పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిషన్స్ పేరుతో వేలకు వేల రూపాయలు విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని, స్థానిక అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు ఎస్.సాయి ప్రకాష్, సహాయ కార్యదర్శి వాసు నాయుడు, ఉపాధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు : మహాశివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన ఓంకారం, కృష్ణనంది, శివనంది క్షేత్రాలలో రాష్ట్రస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు సోమవారం ముగిశాయి. చివరి రోజు ఓంకార క్షేత్రంలో సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది జతల వృషభాలు పాల్గొన్నాయి. అలాగే కృష్ణనంది క్షేత్రంలో చివరి రోజు పాల పండ్ల విభాగంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తపల్లికి చెందిన గల్లా సాయికుమార్ వృషభాలు విజేతగా నిలిచాయి. రుద్రవరం గ్రామానికి చెందిన బి గౌడ్ వృషభాలు రెండో బహుమతి సాధించాయి. శివనంది క్షేత్రంలో విజేతలకు వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, కమిటీ నిర్వాహకులు, ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న శిల్ప భువనేశ్వర్ రెడ్డి

పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

(5వ పేజీ తరువాయి..) గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, విద్యార్థి ఉద్యమ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ పట్టభద్రులను కోరారు. మండలంలోని ఎర్రమఠం, పాత మాడుగుల, ముసలమడుగు గ్రామాలలో పోతుల నాగరాజుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి పోతుల నాగరాజును శాసన మండలికి పంపించేందుకు సహకరించాలని కోరారు. **పాములపాడు :** ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, వ్యవసా కార్మిక సంఘం నాయకులు ఏసేపు, రజక సంఘం నాయకులు రామకృష్ణ కోరారు. ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ఎస్ఆర్ గోపాల్, దేవికను, ఉపాధ్యాయులను, ప్రభుత్వ కార్యాలయంలో అధికారులను కలిసి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. **కొలిమిగుండ్ల :** ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మొదటి ఓటు వేసి గెలిపించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పి దావీదు పట్టభద్రులను కోరారు. కొలిమిగుండ్లలోని స్థానిక సాయి చైతన్య స్కూల్‌లో ఆయన ఉపాధ్యాయులను కలిసి పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. **పాణ్యం :** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకి మద్దతుగా పాణ్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య, సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం నిర్వహించి పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, సమాఖ్య నాయకులు రాజేష్, వాల్మీకి సంఘం నాయకులు మిద్దె వెంకట నాయుడు, రమణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపు కోసం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వాదం నాగమోహన్, సిఐటియు నాయకులు షేక్ ఖాదర్ వలీ, బి రహంతుల్లా వెలుగోడు మండలంలో రేగడ గూడూరు, వేల్పనూరు గ్రామాల్లో హైస్కూలు, సచివాలయాలు, బ్యాంకులు, హాస్పిటల్లో కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. **బండి ఆత్మకూర్ :** పోతుల నాగరాజును గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ రత్నమయ్య వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దేవిడ్‌లు మండలంలోని ఏ కోడూరు, బండి ఆత్మకూరులోని జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూరిబా పాఠశాల, మోడల్ హైస్కూల్‌లో విస్తృత ప్రచారం చేశారు. ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాములపాడులో..

వెలుగోడులో..

కొత్తపల్లిలో..

బండి ఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహానందిలో భక్తులకు తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో జరుగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న భక్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక ఏర్పాట్లు చేశామని గొప్పలు చెప్పిన ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు భక్తులకు కనీసం తాగునీరు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు తాగునీరు లేక, కనీసం మరుగుదొడ్ల కోసం బయటికి వెళ్లేందుకు నీరు లేక నీటి ప్యాకెట్లు కొనుగోలు చేసిన పరిస్థితి క్షేత్రంలో నెలకొంది. ఆలయ ముందు భాగంలోని నంది సర్కిల్ ప్రాంతంలో లైటింగ్ సదుపాయం సరిగా లేక భక్తులు చాలా అవస్థలకు గురయ్యారు. పార్కింగ్ స్థలాల్లో తాగునీరు, నిలబడేందుకు నీడ లేక నరకయాతన అనుభవించారు. మహానంది గ్రామంలోని పార్వతీపురం కాలనీలో గత మూడు రోజుల నుండి తాగునీరు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులు శివరాత్రికి బంధువులను పిలుచుకొని వారికి తాగునీరు అందించలేక మినరల్ వాటర్ క్యాన్లు కొనుక్కున్న పరిస్థితి ఏర్పడింది. మహానంది అంటే నీటికి ప్రాముఖ్యత. కానీ తాగునీరు మాత్రం భక్తులకు, స్థానికులకు కరువు. సంబంధిత అధికారి మాత్రం పార్వతీపురం కాలనీకి ఉన్నతాధికారి నుండి ఆదేశాల మేరకు తాగునీరు బంద్ చేశామని పంచాయతీ అధికారులకు ముందే సమాచారం ఇచ్చామని చెప్పడం స్థానికులకు ఆశ్చర్యాన్ని గురి చేసింది. ఆలయ అధికారులు, పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని పార్వతీపురం కాలనీ వాసుల, స్థానికుల తాగునీటి కష్టాలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ర్యాలీగా వస్తున్న నాయకులు

పేదల కడుపు కొడుతున్న మాజీ ఎమ్మెల్యే

- కేసును వెనక్కి తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్, వాల్మీకి సంఘం ధర్నా

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి భూ పంపిణీ జరగాకుండా పేదల కడుపు కొడుతున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరావు మాదిగ, వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు ఉలవల నరసింహుడు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తీరుకు నిరసనగా ఎంఆర్‌పిఎస్, వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో కొలిమిగుండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్, బస్టాండ్, ఎస్సీ కాలనీ, సాయిబాబా గుడి మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు భూ పంపిణీ చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చూస్తుంటే ఆ భూ పంపిణీ జరగాకుండా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి కోర్టుకు వెళ్లారని, అందుకు నిరసనగా ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. కోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని కొత్త ముచ్చుమర్రి గ్రామ పంచాయితీ పరిధిలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి సోమవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేంద్ర, మాజీ సర్పంచు మద్దిలేటి, వైసిపి నాయకులు కాటం రమేష్‌రెడ్డి భూమి పూజ చేశారు.

ఈ సందర్భగా రమేష్‌రెడ్డి మాట్లాడారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో కొత్త ముచ్చుమర్రి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి రూ.17.5 లక్షలు ప్రభుత్వం నిధులు మంజురు చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు ఏర్పాటు చేస్తు నిత్యం ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్నారని తెలిపారు.

జెసిబితో పునాదులు తీసున్న దృశం

పక్కా గృహాలను పూర్తి చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

పక్కా గృహాలను లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆత్మకూర్ ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో నిర్మించుకుంటున్న జగనన్న కాలనీ లబ్ధిదారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పక్కా గృహాలు నిర్మించుకుంటున్న వారికి పొదుపుల ద్వారా అదనపు రుణాలను బ్యాంకుల ద్వారా ఇప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకుని పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎం ఉమా మహేశ్వరమ్మ, పొదుపు గ్రూపు సభ్యులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

యువకుడి మృతి ఘటనపై విచారణ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన విద్యుత్ షాక్ తగిలి శివ అనే యువకుడు మృతి చెందిన ఘటనపై సోమవారం ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విచారణ చేపట్టారు. ముందుగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండల విద్యుత్ శాఖ ఎఇ క్రాంతికుమార్‌ను ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న కొందరి వ్యక్తులకు విచారించారు. మృతిడి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు స్వీకరించారు.

నష్టపరిహారం రూ. 50 లక్షలు ఇవ్వాలి : బిసి సంఘం

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన శివ కుటుంబానికి రూ.50 లక్షాలు నష్ట పరిహారం ఇవ్వాలని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్షం వల్ల ఒక నిండు ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించకపోవడంతో విద్యుత్ షాక్ తగిలి శివ మృతి చెందాడన్నారు. చేతికొచ్చిన కుమారుడు అర్థాంతంగా మృతి చెందడంతో కుటుంబ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. శివ కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలో

వివేకానంద విద్యా విహార విద్యార్థులకు ప్రశంసలు

ప్రజాశక్తి - పాములపాడు

మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలో పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి భక్తులను అలరించారు. జుపాడుబంగ్లా మండలం తూడిచర్ల గ్రామ సమీపంలోనిశంకర మల్లేశ్వరస్వామి మహ శివరాత్రి ఉత్సవాలను ఘనంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు మహాశివరాత్రి విశిష్టతను నృత్య రూపకంలో ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనను చూసి ప్రజలు, ఆలయ కమిటీ, పలువురు ప్రశంసించారు.

నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

ఎఐసిసి సభ్యులుగా జె.లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎఐసిసి సభ్యులుగా జె.లక్ష్మీ నరసింహ యాదవ్ ను నియమిస్తూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సోమవారం ఓ ప్రకటన జారీ చేశారు. ఎపి నుండి 45 మందిని ఏఐసిసి సభ్యులుగా ఎన్నుకోగా అందులో నంద్యాల జిల్లా నుండి డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

వైభవంగా ఉమామహేశ్వరుల రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఉమామహేశ్వరుల రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రథోత్సవంలో పాల్గొని ఉమా మహేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రథాన్ని లాగారు. భక్తులు అధిక సంఖ్యలో రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవం ముందు నిర్వహించిన నందికోల, చెక్కభజన కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక అధికారి హరిచంద్ర రెడ్డిలు ప్రత్యేక వసతులు కల్పించారు. కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, ఉమామహేశ్వర నిత్య అన్నదాన సంస్థ కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, నాయకులు పాతపాడు వెంకటేశ్వరరెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, జోలాపురం తిరుపాల్, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, కిషోర్ శర్మల, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, ఆలయ పాలకమండలి సభ్యులు బింగిమళ్ల హనుమాన్ శెట్టి, యామ చిన్న పుల్లారెడ్డి, సంగు రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఎస్‌డిపిఐ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డు ట్యాంక్ ఏరియాలో ఎస్‌డిపిఐ పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షులు హాఫీజ్ అతావుల్లా ఖాన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎస్‌డిపిఐ నందికొట్కూరు నియోజకవర్గంలో కుడా ఎమ్మెల్యేగా పోటి చేస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు మహేబూబ్ బాష, ఉపాధ్యక్షులు లింకన్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించండి

ప్రజాశక్తి - పాములపాడు : ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు పాఠశాలలోని ఉపాధ్యాయులను కోరారు. సోమవారం భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, గోవిందు, తెలుగు యువత మండల అధ్యక్షులు మధు కృష్ణలు ప్రచారం నిర్వహించారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నంద్యాల : రాజమండ్రిలోని నన్నయ యూనివర్సిటీలో ఈనెల 22న జరిగే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రాంబాబు కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సిసింద్రీ, శివశంకర్, నాయకులు సతీష్, రమణ, శంకర్ తదిరులు పాల్గొన్నారు.

బిజినవేములలో రథోత్సవ వైభవం

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని బిజినవేముల గ్రామంలో కాశీ చంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం సర్పంచి రవి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. తిరుణాల మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బైరెడ్డి శివారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తిరుణాల ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలు కొణిదెల, నాగటూరు, మల్యాల, నందికొట్కూరు, మద్దిగట్ల ప్రజలు భారీగా తరలివచ్చారు. అనంతరం తిరుణాల సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిని రూ.40,000 రవి యాదవ్ విరాళంగా ఇచ్చాడని నిర్వాహకులు తెలిపారు. రెండవ బహుమతి స్వామిదాస్ రవికుమార్ రూ.30,000, మూడో బహుమతి కీ.శే. ఆంజనేయులు పేరుపై కుమారుడు రూ. 20,000, నాలుగో బహుమతి మాకం రమేషయ్య రూ.10,000, ఐదవ బహుమతి కీ.శే. జక్కుల బుగ్గన్న పేరుపై కుమారులు రూ.5,000 అందజేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్‌వి రమణ, ఎంపిపి మురళీ కృష్ణారెడ్డి, పబ్బతి రవికుమార్, ఎంపిఇసి చందమాల సురేష్, శ్రీ నంది జూనియర్ కాలేజ్ శ్రీకాంత్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రమణీయం సిద్దేశ్వరుడి ఊరేగింపు

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో సిద్దేశ్వరుడి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగ చివరి రోజు సోమవారం సాయంత్రం అశేష భక్త జనం మధ్య క్షేత్రంలోని పుర వీధుల్లో స్వామి వారి రథోత్సవం వైభవంగా జరిగింది. రథోత్సవంలో నంది కోల ఉత్సవం ఆకర్షణగా నిలిచి భక్తులకు కనివిందు చేసింది. ముందుగా ఆలయ చైర్మన్ అన్న్య విశ్వనాథరెడ్డి, కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్‌లు భక్తులతో కలిసి ఉత్సవమూర్తులను చేర్చారు. అనంతరం అర్చకులు భాస్కర శర్మ, ప్రసాద్ శర్మ, చక్రపాణి శర్మ, మల్లికార్జున శర్మ, మృగపాని శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాణ్యం సిఐ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో బండి ఆత్మకూరు ఎస్ఐ బాబు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఓంకారం హుండీ కానుకలు లెక్కింపు : నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఓంకార క్షేత్రంలో భక్తులు చెల్లించుకున్న హుండీ కానుకలను ఆలయ అధికారులు సోమవారం లెక్కింపు చేపట్టారు. ఆలయ చైర్మన్ అన్యం విశ్వనాథరెడ్డి, ఈవో నాగప్రసాద్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారిని ఈవో స్వర్ణముఖి నేతృత్వంలో హుండీ లెక్కింపు చేపట్టారు. శాశ్వత హుండీ లెక్కింపులో రూ.2.8 లక్షలు, మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీలో రూ.82,000 నగదు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఆలయ సిబ్బంది, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఓంకారేశ్వరుని రథోత్సవంలో పాల్గొన్న భక్తజనం

నయనానందకరం మహానందీశ్వరుని రథోత్సవం

ప్రజాశక్తి - మహానంది

మహానంది పుణ్యక్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లకు రథశాల వద్ద ప్రత్యేక పూజలు, బలి పూజలు వేద మంత్రాలతో వేద పండితులు, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి చైర్మన్ మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత వేలాదిమంది భక్తుల సమక్షంలో ఆలయ మాడ వీధుల్లో స్వామి అమ్మవార్లను రథంపై కొలువుదీర్చి రథోత్సవం నిర్వహించారు. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజన, కేరళ వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ రథోత్సవం నయనానందకరంగా సాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. **గడివేముల :** మండలంలోని శ్రీ దుర్గ భోగేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. భోగేశ్వర స్వామి వారిని రథంపై ఊరేగించారు. అలాగే ఆలయంలో స్వామి వారికి ధ్వజ అవరోహణ, సాత్విక బలి, మహన్యాస పూర్వక రుద్రభిషేకం,రథోత్సవం,పూర్ణాహుతి, నంది కోల సేవ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్యామ్ సుందర్ శర్మ, గిరిధర్ శర్మ తెలిపారు. ఆవాంఛనీయ సంగంటన జరగకుండా ఎస్సై బీటీ వెంకటసుబ్బయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ ఐసాని సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. **బేతంచెర్ల :** బేతంచర్ల మండలం హెచ్ కొట్టాల గ్రామ సమీపంలో వెలసిన ముచ్చట్ల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడవరోజు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. రథంపై స్వామి అమ్మవారి ఉత్సవ విగ్రహాలనుకొలువు ఉంచి ఊరేగింపు చేశారు. **పాణ్యం:** పాణ్యంలో పాణికేశ్వర స్వామి తిరుణాల సోమవారం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈఓ లక్ష్మీ నారాయణ, సిబ్బంది తిరుమలయ్య, మద్దిలేటి పాల్గొన్నారు.

మహానందిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు